సినిమా తార

కొడవటిగంటి కుటుంబరావు

పదేళ్ళ క్రితం జానకికి పదిహేనేళ్ళు. అంటే ఇప్పుడిరవై యిదో ఏదు నడుస్తున్నదన్నమాట. క్షమించండి—జానకి ఇప్పుడు పేరు మార్చుకున్న సినిమా తార. సినిమా తారల వయసు నిర్ణయించటానికి వేరే గణితం వుంటుందని వేరే చెప్పాలా? జానకి ఇప్పటి పేరా? చాలా అనవసరం, నా మాట నమ్మండి.

ఇప్పుడు జానకికి కులం లేదు. కాని పదేళ్ళ క్రితం ఆవిడ వేశ్య. అంటే అప్పటికింకా వృత్తిలో ప్రవేశించలేదనుకోండి. ఆపని కూడా జరిగి ఉండవలసిందే—ఆవిడ మేనమామ రాహువల్లే అడ్డుపడకుండా వుంటే. ఆయన—అంటే ఆ మేనమామ—సంస్కర్త, చాలామందికి పెళ్ళిళ్ళు చేయించాడు జానకికి కూడా చేయించేవాడే—చచ్చిపోకుండా వుంటే!

తన శిక్షణ కిందా, రక్షణకిందా వుంచి జానకిని మేనమామ ఉద్ధరింతా మనుకుంటే జానకి ఆయనకు తెలియకుండా.

ఒక కొంటెపని చేసింది. అది జానకి మొదటి ప్రణయం. వెంకటేశ్వర్రావు కూడా అది మొదటిప్రణయమే. మొదట చూపులు కలియటం దగ్గర్నించీ వీడుకోలు నిట్టూర్పుల వరకూ ఈ ప్రణయగాధ జానకి ఆధ్వర్యంక్రింద ఆమె వేసిన పట్టాలమీదే నడిచింది. కాని ఈ సంగతి వెంకటేశ్వర్రావు ఎరగడు ఆఖరువరకూ అతను తన ప్రణయం ఫలించటానికి కారణం తన ధైర్య సాహసాలే నను కున్నాడు. ఆ విశ్వాసంతోనే అతను తనను అభినందించు కున్నాడు; తన మాయలో పడినందుకు జానకినిచూసి ప్రేమ పూర్వకంగా జాలిపడ్డాడు. బోగంపిల్లను ప్రేమించిన తన ఔదర్యానికి తనకే ఆశ్చర్యం వేసింది. ఇంతటితో తను గొప్పకథలో నాయకులతోటివాడై పోయి నట్టుగా భావించాడు.

అయితే ఇతర విషయాల్లో మాదిరి గానే ప్రణయం సలక్షణంగా ఉండటానికి పూర్వానుభవం అవసరం. ఈ పూర్వాను భవం మన కాముకు లిద్దరిలోనూ చాలా లోపించింది. అందుచేత ఈ ప్రణయంలో రసికత్వం కంటె ఉద్రేకమూ, ఆనందం ఆవేదనా అతిశయించటం జరిగింది. అందుకు క్రెడిట్—ఆ విషయం ఇద్దరికీ తెలియదు.

కాలక్రమాన ఇద్దరూ అనుభవజ్ఞులైనా తనుకోండి. జానకి వృత్తిలోకి దిగక తప్పలేదు; ఎంత జాగ్రత్తమనిషి అయి నప్పటికీ వెంకటేశ్వర్రావు పరస్త్రీనిచూడక మాననూ లేదు. కాని ఇద్దరికీ మొదటి ప్రణయం మరుపు రాలేదు. జరిగింది జరిగినట్టు జ్ఞాపకం పెట్టుకున్నారని కాదు—అట్లా జ్ఞాపకం పెట్టుకుంటే ఏప్రణయమూ బాగుండదు. అందుచేత మరవదగిన అంశాలు సంపూర్ణంగా మరిచి, మిగిలిన కథ బహుశ్రద్ధగా జ్ఞాపకంవుంచుకున్నారు. కాకపోతే ఏమిటంటే జానకికంటె వెంక టేశ్వర్రావు తన మొదటిప్రణయాన్ని జాస్తిగా స్మరించేవాడు; ఎక్కువగా ఆరా ధించేవాడు; తరవాత ఎక్కువగా నిట్టూర్చే వాడు, "నీకోసం దిగులుపడి చచ్చి పోతాను!" అని అన్న జానకి మాటలు అతని చెవుల్లో మోగుతున్నట్టే ఉండేవి.

మేనమామ చచ్చిపోయిన తరవాత జానకి తన తల్లి దగ్గిరికి వెళ్ళి పోయిన కొత్తలో, వెంకటేశ్వర్రావు తన ప్రణయ కథ ముగిసిందని గుర్తించ లేదు. ఈ నాటకానికి నాందిప్రస్తావనలు మాత్రమే అయినవనీ అసలు నాటకమంతా ముందే వుందనీ నమ్మాడు. ఇప్పుడు పడినతెర మళ్ళీ లేవటానికి అంతరాయంగా సంఘమూ, ఆచారాలూ, మూఢవిశ్వాసాలూ మొదలైన వెన్నో వున్నవని అతనికి తెలియకపోలేదు కాని ఎప్పుడో, ఎట్లాగో, ఇవన్నీ తొలిగిపోయి ఈ తెర మళ్ళీ పైకి లేచి అసలు నాటకం ప్రారంభ మవుతుం దనే అతని భ్రమ.

ఆ భ్రమ యథార్థమైంది. మళ్ళీ జానకి

యువ



వెంకటేశ్వర్రావూ కలుసుకున్నారు. ఇది కేవలమూ ప్రమాదవశాన జరిగిన పునస్సంధానం కాదు. ఒకరినొకరు కలుసుకోబోతున్న సంగతి ముందుగా ఇద్దరికీ తెలుసును. ఆ కారణంచేత తమ పాత ప్రణయకథను ఇద్దరూ స్మరించారు. ఒకరి కోసం ఒకరు ఎక్కువైన ఆత్రంతో ఎదురుచూశారు కూడానూ.

కాని తీరా కలుసుకునేటప్పటికి ఇద్దరికి అనుకున్న వికారాలు కలగలేదు. ఒకరి కళ్ళ కొకరు కొత్తగా కనిపించారు. నిజానికి ఈ మార్పు వాళ్ళ స్వరూపాల్లో కలిగినది కాదు. అది అట్టే చెప్పుకోదగిన మార్పుకాదు. జానకి విడిగాకూడా కొద్ది మేకప్‌మీదవుండటమూ, లిప్‌స్టిక్ వుపయోగించటమూ అభ్యసించింది. అది మినహాయిస్తే జానకి దాదాపూ పదేళ్ళకిందటి జానకే. ఈ పదేళ్ళలోనూ వెంకటేశ్వర్రావుకు అధికంగా సంక్రమించిందల్లా ఒక చత్వారపు సులోచనాల జోడూ. అతిక్షౌరంవల్ల బిరుసెక్కి నలుపుకు తిరిగిన గడ్డమూనూ.

ఆ మార్పు మనుష్యుల్లో లేదు. వాతావరణంలో యేర్పడ్డది. జానకి నటించిన రెండుమూడు చిత్రాలూ వెంకటేశ్వర్రావు చూసి కొద్ది ప్రయత్నంతో ఆమెను క్షమించగలిగాడు. జానకి జీవితంలో తటస్థించిన ఈ శోచనీయాంశం తనకూ జానకికీ వున్న సంబంధాన్ని యేవిధంగానూ బాధించ దనుకున్నాడు. కాని జానకి కళ్ళబడ్డ మరుక్షణమే ఆమె సినిమా తారత్వం పెడేలున నుదుటిన తగిలినట్టయింది. అసమర్థపు తారే కానివ్వండి. జానకి తార కావటానికీ, మొహానికీ పెదవులకూ

రంగుపూసు కోవటానికీ వెంకటేశ్వర్రావు అభ్యంతర పెట్టలేదు. అతన్ని హింసించింది ఆమెహోదా. ఆవిడ వాలకం. ఆవిడ చుట్టూ వున్న వాతావరణం. చుట్టూ రకరకాల మగవాళ్లు, కొందరు ఆవిడను సంతోషపెట్టటమే, ఆవిడ తమవంక చూసేటట్టు చెయ్యటమే జీవితాశయమన్నట్టు శ్రమపడుతున్నారు. ఆవిడ నోటివెంట చిన్నకోరికవస్తే జనం తొక్కిసలాడుతూ ఆమె పనిచెయ్యటానికి పరుగెత్తుతున్నారు. తను చక్కని సోఫా మీద—స్టూడియో ప్రాపర్టీయే ననుకోండి—కూర్చుని యితరులు నిలబడి వుంటే తనకేమీ పట్టనట్టూ, ఇంతమందిని ఉద్ధరించటానికి యేలోకంనించో దిగి వచ్చినట్టూ ప్రవర్తిస్తున్నది.

ఇది సహించటం చాలా కష్టమయింది వెంకటేశ్వర్రావుకు. తను ప్రేమించిన వ్యక్తికీ, ఈ రంగుల బొమ్మకూ ఏమిటి సాపత్యం? తన కోసం దిగులుపడి చచ్చిపోయే జానకి ఇట్లాగేనా వుండేది?

తననుగురించి జానకికూడా ఇట్లాగే భావిస్తున్నదని వెంకటేశ్వర్రావు కలలో కూడా భావించలేదు. అతను కనిపించగానే తన గుండె ఎట్లా జల్లుమనేదీ, అతనితో ఏకాంతంకోసం తన మనస్సు యెంత పరితపించేదీ, అది లభ్యమైపోయే దాకా ప్రతిక్షణమూఎట్లా యుగంగాతోచేదీ వైనవైనాలుగా ఊహించుకుంది జానకి. అతని సమక్షంలో తనని ఆదరించబొయ్యే ముగ్ధత్వం ఊహించుకుని నవ్వుకుంది కూడానూ. తను ప్రేమించిన వెంకటేశ్వర్రావు అమాయకుడు. వెనకటి ప్రణయ కథలో తను గీసిన గీతవెంబడే నడిచిన వాడు. తన మాతృత్వాన్ని సమగ్రంగా తృప్తిపరచినవాడు. ఇటీవల అతను రెండు నవలలు రాశాడు ఆ నవలలు చదివి వెంకటేశ్వర్రావు ఇట్లా అయిపోయినాడే అని చింతించింది కాని, జానకి కొద్ది ప్రయత్నంతో అతన్ని క్షమించగలిగింది. ఆ నవలలను అతను నిర్లిప్తుడై రాసిఉంటా డనుకున్నది. అవి అతనిలో చెప్పుకోదగిన మార్పేమీ తెచ్చి ఉండ వనుకున్నది.

అతను రాసిన నవలతాలూకు ఫిలిం రైట్సు కొని అందులో నాయికగా తనను ఎన్నుకున్నారని తెలిసినప్పుడు జానకి ఒకవిధంగా సంతోషించింది. అతను నవలరాసిన కించిత్తు దోషమూ తను అందులో పాత్రధారణ చెయ్యటంవల్ల సమసిపోతుందని ఆమె హృదయంలో ఒక అస్పష్టవిశ్వాసం ఉండింది.

కాని తీరా ఎదట పడేటప్పటికి అతను కాకపోయినా, అతని చుట్టూవున్న వాతావరణం చాలా కొత్తగా కనిపించింది జానకికి. ప్రొడ్యూసరూ, ఇతర పెట్టుబడిదార్లూ అతన్ని గొప్ప చెయ్యటమూ, అతని నోటవచ్చే ప్రతి అభిప్రాయాన్నీ అతిశ్రద్ధతో వినటమూ, తమ కష్టసుఖాలు అతనితో సవినయంగా చెప్పుకోవటమూ

చూసి యేమనుకోవాలో తెలియలేదు జానకికి.

"ఈ ముష్టినవల రాసినందుకు ఇతని కింత పలుకుబడా?" అనుకున్నది జానకి. సరిగా ఆ సమయాన్నే వెంకటేశ్వర్రావు "ఈ ముష్టివేషాలు వేసినందు కీమనిషి కింత బ్రహ్మరథమా?" అనుకుంటున్నాడు ఆమెను గురించి.

ఎవరో వచ్చి కవిగారినీ, తారనూ పరస్పరం యెరుకపరిచారు. ఇద్దరూ ఒకరినొకరు పూర్వం ఎరగనట్టే నటించారు. ఇద్దరికీ ఒకటే ఆలోచన—ఒకటే భయం కలిగింది। "ఇకముందు—అంటే ఈ కొత్తగా అయిన పరిచయం ముదిరిన కొద్దీ—ఒకరితో ఒకరు ఎట్లా ప్రవర్తించాలి?" అతిశ్రద్ధతో ఒకరినొకరు తప్పించుకు తిరగసాగారు—జానకీ వెంకటేశ్వర్రావులు. సామాన్యంగా సినిమా లైనులో స్త్రీపురుషులు మాట్లాడుకునేటంత స్వేచ్ఛగాకూడా ఇద్దరూ మాట్లాడుకోవటం లేదు.

వెంకటేశ్వర్రావు తన నవలను నాటకంగా మార్చటంలో నిమగ్నుడై వున్నాడు. (ఈ నాటకం స్టేజికి పనికి రాకుండా రాస్తే సినారియో అనిపించుకుంటుంది.) ముందుముందు రిహార్సల్సు నడిపే బాధ్యతకూడా అతనిమీదే వుంది.

అప్పుడప్పుడూ వెంకటేశ్వర్రావుకు లేనిపోని ఆలోచనలు వస్తూవుండేవి; తను ప్రయత్నంచేస్తే ఈ జానకిని మళ్లీ తన ప్రియురాలుగా మార్చవచ్చునేమో। జానకిని తప్పించుకు తిరగటంమూలాన జానకిని గురించిన ఆలోచన మరింత జాస్తి అయినట్టు కనపడేది. మధ్యమధ్య వెర్రిసంతోషం కలిగేది—జానకి తన కథకు కథానాయికగా నటిస్తున్నదని. ఆవిడ గొప్పతార అనికాదు సుమండీ—అతని వెనుకటి ప్రియురాలు కనక. మనలోమాట—అసలు ఆ నవలలోవున్న నాయికానాయకులు జానకీ వెంకటేశ్వర్రావులే। అనగా, క్రియకు జానకి వేస్తున్నది తనవేషమే।

ఈ విధంగా తన మనస్సు మెత్తబడే చిహ్నాలు కనిపించినప్పుడల్లా వెంకటేశ్వర్రావు "జానకి తను గొప్పతార అయినందుకు పట్టరాని అతిశయంతో విర్రవీగుతూ వుంటుంది।" అని నిశ్చయం తెచ్చిపెట్టుకునేవాడు.

జానకి మనస్సుకూడా అప్పుడప్పుడూ మెత్తబడేది. ఒక్కసారి అతను ఒంటరిగా చిక్కితే। కసికొద్దీ అతని రెండు బుగ్గలూ కొరికి అయినాసరే అతన్ని వెనకటి వెంకటేశ్వర్రావును చెయ్యటానికి వీలవుతుందేమో।

"అయినా అతను పెద్దవాడై కూర్చున్నాడు. అందరితోనూ దబాయించి మాట్లాడతాడు. 'నా కిది ఇట్లా ఉండాలి. అది అట్లా వుండటానికి వీల్లేదు" అంటాడు. తనకే సాహసంలేదు అట్లా మాట్లాడేటందుకు. అతనికి తప్పకుండా

యువ

వల్లమాలిన అతిశయం ఎక్కువుంటుంది!" అనుకునేది జానకి.

వెంకటేశ్వర్రావు తనతోకంటె ఇతర ఆడవాళ్ళతో ఎక్కువ ఆప్యాయంగా మాట్లాడటం గమనించి జానకి అందులో నటన ఎంత వుందో కనిపెట్టడానికి ప్రయత్నించేది. ఆవిడ తనతోకంటె ఇతర పురుషులతో మాట్లాడేటప్పుడు చాలా ఉల్లాసంగా వుండటం చూసి అసూయ పడకుండా వుండాలని వెంకటేశ్వర్రావు విశ్వప్రయత్నం చేసేవాడు.

రిహార్సల్సు ప్రారంభమైనై. జానకిని బాగా తోమవలసి వస్తుందని ముందుగానే నిర్ణయించుకున్నాడు వెంకటేశ్వర్రావు. దానికి రెండు కారణాలు: మొదటి సంగతి—జానకికి నటించటం రాదు. ఆ తరవాత—ఆమె ఇప్పటి స్థితిలో తన వెనకటి ప్రకృతిని చిత్రించనూ లేదు. తను క్రూరంగా ఆమెచేత ఒక్కొక్క వాక్యమే వంద వందసార్లు అనిపించినట్టూ, ఆమె అనలేక పోయినట్టూ ఊహించుకున్నాడు. ఆదృశ్యం ఊహించుకుంటేనే అతని హృదయం కరిగిపోయింది "జానకీ, జానకీ! నీపాత్రను నువే నటించలేనంతగా మారిపోయినావా?" అని తనలో తనే అనుకున్నాడు. అట్లా అనుకున్న తర్వాత కళ్ళవెంట నీరుకూడా కారింది. అట్లాగే నిద్రపోయినా డతను.

అయితే జానకి రిహార్సలు ప్రారంభించే టప్పటికి వెంకటేశ్వరరావు ఊహలన్నీ తారుమారయినై. ఆవిడ తన మొదటి స్పీచ్ చెప్పి ఆపిన పావు నిమిషంవరకూ ఎవరూ నోరు కదల్చలేదు. ఆ నిశ్శబ్దంలో ఎవరో గౌరవపూరితమైన స్వరంతో, చిన్న గొంతుతో "బ్యూటిఫుల్!" అన్నారు. అటుమీదట "అది బాగాలేదు. ఇంకోవిధంగా అను!" అనటానికి వెంకటేశ్వర్రావుకు గుండె లేకపోయింది.

ఆనాటి రిహార్సలు ఆఖరువరకూ అట్లాగే నడిచింది. జానకి చెప్పవదానికి చప్పులేదు. ఆమె ఉచ్చారణను సంస్కరింతా మనుకున్నా, ఎట్లాసంస్కరించాలో వెంకటేశ్వర్రావుకి తెలియలేదు. రిహార్సలు పూర్తిఅయి నటీనటులంతా అవతలికి వెళ్ళినతరవాత ఎవరో అన్నారు; "తెలుగు దేశంలో పుట్టి పైకి రాలేకుండా వుంది కాని నిజంగా జానకి ఎటువంటిఆర్టిస్టు?"

వెంకటేశ్వర్రావు కీమాట చెవిన పడగానే కారం రాచినట్టయింది.

"ఆవేశం ఎవరైనా బాగానే చెయ్యవచ్చును. నేను ప్రత్యేకించి ఆపాత్రను అంత సహజంగా పోషించాను. ఇంకా ఆ రెండో నాయిక పాత్ర నటించడం కష్టం!" అన్నా డతను.

"హేమలత ఆ వేషాన్ని తగలేసేటట్టే ఉంది!" అన్నారు మరొకరు. ఈ ముక్కకూడా వెంకటేశ్వర్రావుకు బాధ కలిగించింది. అతను ఇని రోజులనించీ తన ఆదరాన్ని ఈ హేమలత మీదనే

అవకాశం వుంటుంది. జానకికి మంచి పబ్లిసిటీకూడా అవుతుంది. ఈ ఏర్పాటు అందరికీ నచ్చింది. జానకికికూడా నచ్చింది—కొత్త కాంట్రాక్టు రాసిన మీదట.

కాని ఇంతటితోనైనా కష్టాలు గట్టెక్క లేదు. ఈసారి శ్రమయివ్వటం మొదలు పెట్టినవాడు హీరో—చెవిపోటు తగ్గగానే తలనొప్పి బయటపడ్డట్టు ఇదివరకల్లా హీరోను గమనించినవా రెవరూ లేరు. హీరోయిన్ బెడద తీరిపోగానే హీరో బెడద పట్టుకున్నది.

జరిగిన మార్పులకే నొచ్చుకుంటున్న ప్రొడ్యూసర్లు హీరోను మార్చటానికి సాహసించలేక అసంతృప్తిగా ఆ హీరో తోనే పని ప్రారంభించారు. నాలుగు రోజుల షూటింగు జరిగింది. రషెస్‌వేసి చూసుకున్నారు.

“మీ టాకీ పాడయితే హీరో మూలం గానే పాడు కావాలి!” అన్నాడు వెంక టేశ్వర్రావు.

“వావొచ్చిపడ్డది. ఏమిటీ దారి?” అనుకున్నారు ప్రొడ్యూసర్లు, వాళ్ళలో వాళ్ళు.

“నేను వేసినా ఈ వేషం ఇంతకంటె బాగుండును!” అన్నాడు వెంకటేశ్వ ర్రావు.

వెంకటేశ్వర్రావుగారే హీరో వెయ్యా లన్నారు ప్రొడ్యూసర్లు.

“నేను మాటవరస కన్నాను!” అని అతను గోలెత్తినా వాళ్లు వినిపించుకో లేదు. వెంకటేశ్వర్రావు బలవంతాన ఆమోదించాడు. కాని ఆమోదించినందు కతనికి పశ్చాత్తాపం అణుమాత్రమైనా కలగలేదు.

“జానకిపక్కన వేషం వెయ్యటానికి నేను ఆత్రపడుతున్నానా?” అని అతను తన్ను తాను ప్రశ్నించుకుని అటువంటి దేమీ లేదని నిశ్చయించుకున్నాడు.

ఈ కొత్త మార్పుతో రిహార్సల్సు మొదలుపెట్టారు. ముందు జానకి వేస్తున్న రెండో నాయిక తాలూకు దృశ్యాలు రిహార్స్ చేశారు. బాగానే నడిచినై. అవి షూట్ చేసి చూసుకున్నారు. తృప్తికరం గానే వుంది.

కాని ప్రణయఘట్టం రిహార్సల్సు వచ్చే టప్పటికి జానకి చిత్రంగా ప్రవర్తించటం మొదలుపెట్టింది. ముక్కలు చెబుతుంటే ఆమె గొంతు ఆర్చుకుపోతున్నట్టయింది. ఉచ్చారణ చెడిపోయింది. మొహాన భావం సరిగా లేదు. అదృష్టవశాత్తూ జానకిని గమనించటంలో పడి వెంకటేశ్వర్రావుకు రిహార్సలు సమయంలో ముచ్చెమటలు పోసిన సంగతి ఎవరూ చూడలేదు.

“బుద్ధితక్కువై తీసుకున్నాను యీ వేషం!” అనుకున్నాడు వెంకటేశ్వ ర్రావు—తన గదిలో దీపమైనా వెలిగించ కుండా కూర్చుని.

జానకి తలుపు తెరచి లోపలికి తొంగి చూసి “వెంకటేశ్వర్రావుగారూ!” అని

అవకాశం వుంటుంది. జానకికి మంచి పబ్లిసిటీకూడా అవుతుంది. ఈ ఏర్పాటు అందరికీ నచ్చింది. జానకికి కూడా నచ్చింది—కొత్త కాంట్రాక్టు రాసిన మీదట.

కాని ఇంతటితోనైనా కష్టాలు గట్టెక్క లేదు. ఈసారి శ్రమయివ్వటం మొదలు పెట్టినవాడు హీరో—చెవిపోటు తగ్గగానే తలనొప్పి బయటపడ్డట్టు ఇదివరకల్లా హీరోను గమనించినవా రెవరూ లేరు. హీరోయిన్ బెడద తీరిపోగానే హీరో బెడద పట్టుకున్నది.

జరిగిన మార్పులకే నొచ్చుకుంటున్న ప్రొడ్యూసర్లు హీరోను మార్చటానికి సాహసించలేక అసంతృప్తిగా ఆ హీరోతోనే పని ప్రారంభించారు. నాలుగు రోజుల షూటింగు జరిగింది. రషెస్‌వేసి చూసుకున్నారు.

"మీ టాకీ పాటయితే హీరో మూలంగానే పాడు కావాలి!" అన్నాడు వెంకటేశ్వర్రావు.

"వావొచ్చిపడ్డది. ఏమిటీ దారి?" అనుకున్నారు ప్రొడ్యూసర్లు, వాళ్ళలో వాళ్ళు.

"నేను వేసినా ఈ వేషం ఇంతకంటె బాగుండును!" అన్నాడు వెంకటేశ్వర్రావు.

వెంకటేశ్వర్రావుగారే హీరో వెయ్యాలన్నారు ప్రొడ్యూసర్లు.

"నేను మాటవరస కన్నాను!" అని అతను గోలెత్తినా వాళ్లు వినిపించుకోలేదు. వెంకటేశ్వర్రావు బలవంతాన ఆమోదించాడు. కాని ఆమోదించినందు కతనికి పశ్చాత్తాపం అణుమాత్రమైనా కలగలేదు.

"జానకిపక్కన వేషం వెయ్యటానికి నేను ఆత్రపడుతున్నానా?" అని అతను తన్ను తాను ప్రశ్నించుకుని అటువంటిదేమీ లేదని నిశ్చయించుకున్నాడు.

ఈ కొత్త మార్పుతో రిహార్సల్సు మొదలుపెట్టారు. ముందు జానకి వేస్తున్న రెండో నాయిక తాలూకు దృశ్యాలు రిహార్సు చేశారు. బాగానే నడిచినై. అవి షూట్ చేసి చూసుకున్నారు. తృప్తికరంగానే వుంది.

కాని ప్రణయఘట్టం రిహార్సల్సు వచ్చేటప్పటికి జానకి చిత్రంగా ప్రవర్తించటం మొదలుపెట్టింది. ముక్కలు చెబుతుంటే ఆమె గొంతు ఆర్చుకుపోతున్నట్టయింది. ఉచ్చారణ చెడిపోయింది. మొహాన భావం సరిగా లేదు. అదృష్టవశాత్తూ జానకిని గమనించటంలో పడి వెంకటేశ్వర్రావుకు రిహార్సలు సమయంలో ముచ్చెమటలు పోసిన సంగతి ఎవరూ చూడలేదు.

"బుద్ధితక్కువై తీసుకున్నాను యీ వేషం!" అనుకున్నాడు వెంకటేశ్వర్రావు—తన గదిలో దీపమైనా వెలిగించకుండా కూర్చుని.

జానకి తలుపు తెరచి లోపలికి తొంగి చూసి "వెంకటేశ్వర్రావుగారూ!" అని



వ్యర్థపరుస్తూ వస్తున్నాడు।

ఒకవారం గడిచేటప్పటికి హేమలత వల్ల రెండో కథానాయిక పాత్ర నెగ్గదని నౌకర్లకు కూడా రూఢి అయిపోయింది.

"కవిగారూ, మీరు కొత్త సినారియాలో మార్పు చెయ్యండి. రెండో నాయికను మొదటి నాయికగా చేసి, ఆ వేషం జానకి కిద్దాం।" అన్నారు ప్రొడ్యూసర్లు.

"జానకి మాత్రం ఆ వేషం చెయ్యగలుగుతుందా?" అన్నాడు వెంకటేశ్వర్రావు.

"అయ్యయ్యో! అట్లా అనకండి. జానకి చెయ్యలేని వేషంలేదు!"

ఒక రోజల్లా కూర్చుని వెంకటేశ్వర్రావు ఒక వేషం వుంచి మరో వేషం తగ్గించాడు. జానకీ హేమలతా పాత్రలు మార్చుకున్నారు. హోదాలు మాత్రం యథాప్రకారమే - జానకి మొదటినాయిక.

క్రొత్తపద్ధతిన రిహార్సలు ప్రారంభించారు. జానకి ఈ కొత్తపాత్ర తాలూకు ముక్కలు మహా ముచ్చటగా అనసాగింది. ఇతర నటులు ఆమె నీసారి వెనకటికన్నా కూడా అభినందించసాగారు. మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు ఈ రిహార్సలులో హేమలత తన ముక్కలు మళ్ళీ జగచెయ్య సాగింది. వెంకటేశ్వర్రావు గొడ్డలి దెబ్బ తిన్నట్టు కుంగిపోయినాడు.

తన సహజమైన పాత్ర హేమలత వాత పడి ఇట్లా చట్టుబండలయింది!

జానకిమీద అతనికి అప్రయత్నంగా గౌరవం పుట్టుకురాసాగింది.

ఆమె నటించిన చిత్రాలు బాగుండక పోవటానికి కారణం పూర్తిగా జానకి కాదేమో. నిజానికి టాకీల్లో నటించడం కంటె ముఖ్యమైనవి లక్షతొంభై ఉన్నై. తను నిజానికి తొందరపడి విమర్శించా డేమో!....ఏమయినా జానకికి అతిశయం ఉన్నమాట నిజం. ఈ జానకి తన జానకి కానిమాట నిజం!

వెంకటేశ్వర్రా విట్లా భావించటానికి ఒకటే సమర్థింపు - జానకి మారకపోతే తనని చూడగానే తన చేతుల్లోకి ఎందుకు ఉరకలేదూ? ఈ జానకి పదేళ్ళక్రితం ఇన్ని రోజులు తనకు సమీపంగా ఉండి కూడా యేమీ చెయ్యకుండా నిగ్రహించుకో గలిగేదేనా?

జానకికి కూడా వెంకటేశ్వర్రావు మీద నానాటికీ గురి కుదురుతున్నది. వెనక నవల చదివినప్పు డనిపించలేదు కాని అతను రాసిన సంభాషణల్లో పాత్రయొక్క ప్రకృతి ఎంత చక్కగా ఇమిడి ఉంది! ఒక్క రోజులో రెండు పాత్రలనూ ఎంత చక్కగా కిందు మీదు చేసేశాడు? ఏ మాత్రమైనా పట్టిస్తున్నదా!... ఏమైనా అత నిప్పుడు తన వెంకటేశ్వర్రావు కాడు. అత నిప్పుడు పెద్దవాడై నాడు. వాళ్ళంతా అతని చుట్టూ ఎట్లా మూగుతారు! ఆ సినారియో చూసుకుని ఏమి మురుస్తున్నారు! తనకనే అత నిట్లా మారిపోయినాడు. లేక పోతే ఇన్ని రోజులు తనని ఇంత నిర్లక్ష్యంగా చూడగలుగుతాడా! వెనకటి మాదిరిగా ఇప్పు డితన్ని దూరాన ఉంచి బాధించి, అట్లా చేసినందుకు వడ్డీకింద మరింత గాఢంగా అతన్ని రొమ్ము కదుముకోవటం తన కిప్పుడు సాధ్యమవుతుందా?

మరొకవారం గడిచింది. హేమలత ఈ పాత్రకూడా నిర్వహించలేదని తేలిపోయింది.

'ఏమండీ, కవిగారూ! ఆ వేషం మరి కొంచెం తగ్గించి చూడండి!'' అన్నారు ప్రొడ్యూసర్లు.

వెంకటేశ్వర్రావు తోక తొక్కిన తాచల్లే లేచాడు. ఇది దౌర్జన్యమన్నాడు. ఇప్పటికే తన కథ చాలా భాగం తగల బడి పోయిందన్నాడు.

''ఎక్కడైనా పాత్రలకోసం మనుష్యుల్ని మార్చుకుంటారు కాని మనుష్యులకోసం చక్కని కథను తగలేసుకోరు. ఇట్లా కథను ధ్వంసం చెయ్యదలిస్తే నా కింత డబ్బిచ్చి ఇంత శ్రమ పడటం దేనికి?'' అన్నాడు వెంకటేశ్వర్రావు.

ఈ ముడి విప్పటానికి ఒకటే ఉపాయం తోచింది అంతమందికీ కలిసి—— అదేమిటంటే, మొదటి సినారియో ప్రకారమే టాకీతీస్తూ రెండువేషాలూ జానకికే ఇవ్వటం. కొంత ట్రిక్ ఫోటోగ్రఫీకి

చెప్పింది—తన పక్కన సరిగా నటించటం తనకు సాధ్యం కాదని! తనను వెనకటి మాదిరిగా ప్రేమించకపోతే మానె, తనమీద అంత పగపట్టాలా? ఆమె మీద కోపం తెచ్చుకోటానికైనా తనలో త్రాణ లేకపోవటం కనిపెట్టి అతను ఆశ్చర్యపడ్డాడు. తన మనస్సుకు పక్షవాతం వచ్చినట్టయింది.

అతను ఇంచు మించు కంపిస్తున్న గొంతుతో, "నామీద నిజంగా నీ కంత అసహ్యమా? కొంత ఉంటుందని నే నూహించాను కాని" — ఇంతకు పైన మాట్లాడలేక పోయినాడు. పరధ్యానంగా ఇసకలో సున్నాలు చుట్టి చెరిపేస్తున్న జానకి చటుక్కున తలయెత్తి, అతనికేసి ఆశ్చర్యంతో చూసింది. ఆ ఆశ్చర్యం అరక్షణంలో కోపంగానూ, మరుక్షణమే ఆవేదనగానూ మారింది.

"అసహ్యమా? నాకు మిమ్మల్ని చూస్తే అసహ్యమా? మగవాళ్ళేం మాట్లాడితే చెల్లదు? మీ మనస్సులో నన్ను చూస్తే అసహ్యం కనక నేను కూడా అంతేనను కుంటారు. మీ కెదురుగా నిలబడి ఆమాట లనాలిపి వచ్చేటప్పటికి నా కడుపులోనించి చెప్పరాని యేడుపు పుట్టుకొస్తున్నది. నేనేం చేసేది? ఎప్పుడెప్పుడో జరిగిన వన్నీ తలపుకొస్తున్నై....అదంతా దేనికి లెండి! నే నీ వేషం వెయ్యను. మీరే వాళ్ళతో చెప్పి కాస్త పుణ్యం కట్టుకోండి —ఇంకేమీ చెయ్యకపోతే చెయ్యక పోయినారు." అన్నది జానకి.

మగవాడు అంత మాటపడి ఊరుకో గలడా? వెంకటేశ్వర్రావు తను ఏమి చెయ్యటానికైనా సిద్ధమేనని రుజువు చెయ్యటానికిగాను జానకిని దగ్గిరికి తీసుకొని ఆమె మొహంమీది రంగును తనివి తీరా ముద్దుపెట్టుకున్నాడు.

"ఊరుకోండి, ఎవరన్నా చూస్తారు!" అన్నది జానకి—కేవలమూ అతనికి ప్రోత్సాహమిచ్చే సదుద్దేశంతో మాత్రమే,